RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ ఆదివారం 12.04.2026 సంపుటి : 03 సంచిక : 126 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Sunday 12.04.2026 Volume: 03 Issue 126 Pages 08 Cost 5/




# విషం కక్కిన వేమూరి కలం

- పతనావస్థకు రాధాకృష్ణ పాత్రికేయం
- వైసీపీ నేతల భార్యల మీద రోత వ్యాఖ్యలు
- వేమూరి రాధాకృష్ణ జర్నలిస్టేనా?
- ఛీ..ఛీ ఇదెక్కడి జర్నలిజం?
- రోత రాతలను ఖండించాల్సిన మేధావులే పత్రికా స్వేచ్ఛ అంటూ భజన చేయడమా?



2లో..




ఈ వారం కొత్తపలుకులో వేమూరి వారు మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ రాజధానిగా మచిలీపట్నం.. విజయవాడ..గుంటూరులను కలుపుతూ 'మావీగన్' అని చేసిన కొత్త ప్రతిపాదనపై శివాలెత్తిపోయారు.తాను జర్నలిస్టుని అని మరచిన వేమూరి ఓ రాజకీయ నేతగా విమర్శలు సంధించారు.రాజధానిగా అమరావతిగా కాకుండా ఇంకే ప్రతిపాదన వచ్చినా కనీసం దాని మంచీ చెడులను విశ్లేషించాల్సిన ఓ పాత్రికేయుడి ధర్మాన్ని మరచి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోపాటు నేతల భార్యలను కించపరుస్తూ దారుణమైన వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై
# పీకో టెక్నాలజీ ఆసక్తి

**ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



పికో టెక్నాలజి సిఇఓ జారోడ్ యుస్టర్ కు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకటరెడ్డి. ఫోటోలో పికో ఇండియా సిఇఓ కోదండరామన్, డైరెక్టర్ సీతారాంలు ఉన్నారు.

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనోదయ):** న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ జీసీసీలల గమ్యస్థానమని పేర్కొన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. బెంగళూరు, ముంబైతో పోలిస్తే తక్కువ ట్రాఫిక్, కాలుష్యం హైదరాబాద్‌కు అడ్వాంటేజ్ అని తెలిపారు. ఆఫీస్ ఆక్యుపెన్సీ హైదరాబాద్‌లో 73శాతం, ముంబైలో కేవలం 52శాతం మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# బీజేపీది కుట్ర రాజకీయం

**నా అభ్యర్థిత్వానికి ఎసరు పెట్టాలనుకున్నారు.. బీజేపీపై మమత తీవ్రారోపణ**

**ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్టు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియా రిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు.**



**కోల్‌కతా:** ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్టు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియా రిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పుడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు. 'ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. తొలగించిన 90 లక్షల మంది ఓటర్లలో 60 లక్షల మంది హిందువులు, 30 లక్షల మంది ముస్లింలు ఉన్నారు. బెంగాలీ మాట్లాడినంత మాత్రమే మనం భారతీయులం కాదా? నిరంతరం పౌరసత్వం నిరూపించుకోవాలా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామంటూ బీజేపీ ఎన్నికల హామీపై మాట్లాడుతూ, ఈ చర్యను వెనుకబడిన వర్గాలపై నేరుగా దాడి చేసేందుకు, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొట్టేందుకు జరుపుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో యూసీసీని అమలు చేసేది లేదన్నారు. రాష్ట్రంలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చి.. ఢిల్లీలో బీజేపీకి ఉద్వాసన పలుకుతామని, ఆ వెంటనే యూసీసీని రద్దు చేస్తామని మమత స్పష్టం చేశారు.

## ఓటమి భయంతోనే
# టీఎంసీ అరాచకాలు

**పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం**

- **బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే శాంతి భద్రతలు**
- **ప్రధాని నరేంద్ర మోదీ**

పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేత పత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.



# 20న మోతేలో కేసీఆర్ భారీ బహిరంగ సభ

**ఏర్పాట్లు పరిశీలించిన జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్**

**వాస్తవం : జగిత్యాల :**

జగిత్యాల జిల్లా మోతేలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.



# విషం కక్కిన వేమూరి కలం

- పతనావస్థకు రాధాకృష్ణ పాత్రికేయం
- వైసీపీ నేతల భార్యల మీద రోత వ్యాఖ్యలు
- వేమూరి రాధాకృష్ణ జర్నలిస్టేనా?
- ఛీ..ఛీ ఇదెక్కడి జర్నలిజం?
- రోత రాతలను ఖండించాల్సిన మేధావులే పత్రికా స్వేచ్ఛ అంటూ భజన చేయడమా?

**ఆంధ్రజ్యోతి సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ఎవరు ఏమనుకున్నా తను మాత్రం ఏపీ సీఎం చంద్రబాబుని 365 రోజులు భుజానికెత్తుకుంటానని తన రాతల ద్వారా నిరూపించుకుంటూనే ఉంటారు.ప్రతీ ఆదివారం వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో కొత్త పలుకు అనే శీర్షిక పేరుతో రాస్తుంటారు.ఈ కొత్త పలుకు శీర్షికలో కొత్తదనం ఏమీ ఉండదు.ప్రతీ వారం తెలుగు దేశం అధినేత చంద్రబాబు భజన చేయడం..ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మీద ద్వేషం కక్కడం మినహా మరొకటి ఉండదు.**

**ఈ వారం కొత్తపలుకులో వేమూరి వారు మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ రాజధానిగా మచిలీపట్నం..విజయవాడ..గుంటూరులను కలుపుతూ 'మావీగన్' అని చేసిన కొత్త ప్రతిపాదనపై శివాలెత్తిపోయారు.తాను జర్నలిస్టుని అని మరచిన వేమూరి ఓ రాజకీయ నేతగా విమర్శలు సంధించారు.రాజధానిగా అమరావతిగా కాకుండా ఇంకే ప్రతిపాదన వచ్చినా కనీసం దాని మంచీ చెడులను విశ్లేషించాల్సిన ఓ పాత్రికేయుడి ధర్మాన్ని మరచి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోపాటు నేతల భార్యలను కించపరుస్తూ దారుణమైన వ్యాఖ్యలు చేశారు.వేమూరి రాధాకృష్ణ మహిళలపై ఇంత దారుణమైన వ్యాఖ్యలను సమర్థిస్తూ అక్కడి అధికార పార్టీ నేతలు మరింత హేళలనగా మాట్లాడుతూ నిరసనలు తెలిపిన వారిపై కేసులు బనాయిస్తుండటం చూస్తున్నాం.తమ పార్టీ నేతల భార్యల విషయంలో తప్పుడు వార్తలు రాశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న నిరసనలపై పత్రికా స్వేచ్ఛపై దాడిగా చిత్రీకరించే పనిని కొందరు నేతలు తలకెత్తుకున్నారు.పత్రికా స్వేచ్ఛనా? లేక వేమూరి స్వేచ్ఛనా ? అనే ప్రశ్న వేయాల్సి ఉంది.పత్రికా స్వేచ్ఛ ముసుగులో ఏదైనా రాయొచ్చా? మహిళలను కించపర్చొచ్చా? అని వేమూరికి మద్దతు ఇస్తున్న ప్రముఖ రాజకీయ మేధావులు తెలపాలి.**




ఆంధ్రజ్యోతి సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ఎవరు ఏమనుకున్నా తను మాత్రం ఏపీ సీఎం చంద్రబాబుని 365 రోజులు భుజానికెత్తుకుంటానని తన రాతల ద్వారా నిరూపించుకుంటూనే ఉంటారు.ప్రతీ ఆదివారం వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో కొత్త పలుకు అనే శీర్షిక పేరుతో రాస్తుంటారు.ఈ కొత్త పలుకు శీర్షికలో కొత్తదనం ఏమీ ఉండదు.ప్రతీ వారం తెలుగు దేశం అధినేత చంద్రబాబు భజన చేయడం..ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మీద ద్వేషం కక్కడం మినహా మరొకటి ఉండదు.వాస్తవానికి వేమూరి రాధాకృష్ణ పూర్వ ఆంధ్రజ్యోతిలో సైకిల్ మీద తిరుగుతూ వార్తలు సేకరించే స్థాయి జర్నలిస్టు అనేది జగమెరిగిన సత్యమే. జర్నలిజంలోకి రాకమునుపు సైకిల్ మీద కిరోసిన్‌ని దొంగతనంగా అమ్ముతుండేవాడినని ఆయనే స్వయంగా ఏదో సందర్భంలో బయటపెట్టారు.ఇంతటి సామాన్య జీవితం నుంచి నేడు ఒకప్పుడు తను పనిచేసిన ఆంధ్రజ్యోతి పత్రికకే అధిపతి అయ్యారంటే ఇందులో వేమూరి రాధాకృష్ణ కృషి ఉందో లేక మరేదైనా మర్మం ఉందో తెలియదు.ఈ విషయం వేమూరి ఏనాడు తన కొత్తపలుకులో రాసుకోలేదు.తన ఎదుగుదలలో ఉన్న మర్మం ఏంటో? తను కష్టపడి ఈ స్థాయికి ఎలా వచ్చానో ప్రపంచానికి తెలిసేవిధంగా ఒకసారి తన కొత్తపలుకులో రాసి ఉంటే బాగుండేది. ఆయన గొప్పతనాన్ని మిగతా పాత్రికేయులు ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ స్వంత పత్రికలు నెలకొల్పి వందల కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించుకుని ఉండేవారు.ఇంకో గమ్మత్తయిన విషయం ఏంటంటే పత్రికల నిర్వహణ లాభాలు తెచ్చే వ్యాపారం కాదు.నిజాయితీగా పత్రికలు నడిపితే ఏ పత్రికకు రూపాయి కూడా లాభం ఉండదు.నిత్యం లక్షలాది రూపాయలు నష్టపోవాల్సిందే.అయితే రాజకీయ నాయకులు తమకు నష్టం వచ్చినా తమకు ఓ మీడియా ఉండాలని వాటిని నష్టాలతో గట్టెక్కిస్తుంటారు.అయితే తాము నిజాయితీ,నిఖార్సు,దమ్మున్న మీడియా అంటూ ఆంధ్రజ్యోతి గురించి గొప్పలు చెప్పుకునే రాధాకృష్ణ అసలు పాత ఆంధ్రజ్యోతిని ఎంతకు కొనుగోలు చేశారు? అప్పుడు ఎంతమంది పెట్టుబడిదారులున్నారు?అందులో తన వాటా ఎంత? ఇప్పుడు పత్రిక లాభాల్లో ఉందా? ఉంటే సంవత్సరానికి ఎంత లాభం? అసలు తన పేరిట విద్యుత్ పవర్ ప్లాంట్ ఎలా వచ్చింది? ఇలా తన ఆర్థిక ఎదుగుదల గురించి పూర్తిగా కొత్తపలుకులో రాయలన్నది మెజార్టీ జనాల అభిప్రాయం.ఆంధ్రజ్యోతికి వేమూరి రాధాకృష్ణ సంపాదకుడు కాదు..ఆయన యజమాని.ప్రతీ వారం ఆయన రాసే కొత్తపలుకు ఓ జర్నలిస్టుగా కాకుండా ఓ సంపాదకుడిగా కాకుండా రాసేది కేవలం ఒక యాజమాని హెూదాలో మాత్రమే.అంటే రాధాకృష్ణ కథనాలు మీడియా స్వేచ్ఛ ముసుగులో యజమాని రాతలుగా మాత్రమే భావించాలి.ఒక పత్రికకు సంపాదకుడిగా ఎవరున్నా రాధాకృష్ణ మాదిరిగా ఇంతలా దిగజారి రాయరనేది ఏ జర్నలిస్టుని అడిగినా చెబుతారు.అసలు జర్నలిజం విలువలను,కట్టుబాట్లను పూర్తిగా దిగాజార్చిన వ్యక్తుల్లో ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణదే ప్రథమ స్థానం అనేది జర్నలిస్ట్ సర్కిల్లో విన్పిస్తున్న టాక్.ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో గడిచిన ఆదివారం కొత్త పలుకు శీర్షికలో రాసిన కథనం జర్నలిజం ఏ స్థాయిలో ఓ వ్యక్తికి అమ్ముడుపోయిందో అర్థం చేసుకోవచ్చు.ఏపీ సీఎం చంద్రబాబు ప్రయోజనంతోనే వేమూరి రాధాకృష్ణ ప్రయోజనం ముడిపడి ఉంటుందనేది కాదనలేని సత్యం.నిత్యం చంద్రబాబును ఆకాశానికెత్తుతూ ఆయన ప్రత్యర్థులకి మరకలు అంటించడంలో వేమూరిని మించిన కావలి మరొకరు ఉండరంటే అతిశయోక్తి లేదుకావచ్చు. ఎందుకంటే ఈ వారం కొత్తపలుకులో వేమూరి వారు మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ రాజధానిగా మచిలీపట్నం..విజయవాడ..గుంటూరులను కలుపుతూ 'మావీగన్' అని చేసిన కొత్త ప్రతిపాదనపై శివాలెత్తిపోయారు.తాను జర్నలిస్టుని అని మరచిన వేమూరి ఓ రాజకీయ నేతగా విమర్శలు సంధించారు.రాజధానిగా అమరావతిగా కాకుండా ఇంకే ప్రతిపాదన వచ్చినా కనీసం దాని మంచీ చెడులను విశ్లేషించాల్సిన ఓ పాత్రికేయుడి ధర్మాన్ని మరచి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోపాటు నేతల భార్యలను కించపరుస్తూ దారుణమైన వ్యాఖ్యలు చేశారు.వేమూరి రాధాకృష్ణ మహిళలపై ఇంత దారుణమైన వ్యాఖ్యలను సమర్థిస్తూ అక్కడి అధికార పార్టీ నేతలు మరింత హేళలనగా మాట్లాడుతూ నిరసనలు తెలిపిన వారిపై కేసులు బనాయిస్తుండటం చూస్తున్నాం.తమ పార్టీ నేతల భార్యల విషయంలో తప్పుడు వార్తలు రాశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న నిరసనలపై పత్రికా స్వేచ్ఛపై దాడిగా చిత్రీకరించే పనిని కొందరు నేతలు తలకెత్తుకున్నారు.పత్రికా స్వేచ్ఛనా? లేక వేమూరి స్వేచ్ఛనా ? అనే ప్రశ్న వేయాల్సి ఉంది.పత్రికా స్వేచ్ఛ ముసుగులో ఏదైనా రాయొచ్చా? మహిళలను కించపర్చొచ్చా? అని వేమూరికి మద్దతు ఇస్తున్న ప్రముఖ రాజకీయ మేధావులు తెలపాలి.

చంద్రబాబుకు అండ్ బ్యాచ్‌కి ఏ చిన్న ముల్లు గుచ్చుకున్నా అప్పటివరకూ కలుగులో ఉన్న కొందరు మేధావులు బయటకొస్తారు.అసలు రాజధానిగా ఎక్కడ ఉండాలో? ఎక్కడ నిర్మించుకోవాలో అక్కడి ప్రజల అభీష్టం ప్రకారం ఉంటుంది. వానొస్తే అక్కడ నీళ్లను ఎత్తిపోయడానికే వందల కోట్ల రూపాయలను ఖర్చుచేయాల్సి వస్తోందని వస్తున్న విమర్శలను వేమూరి రాధాకృష్ణ అసలు విశ్లేషించరు.మా చంద్రబాబు ఏది చెబితే అదే బ్రహ్మాండం అంటారు.బాబు ఏపీకి ప్రత్యేక హెూదా అంటే ఔను నిజమేని వేమూరి భజన చేస్తారు..కాదు కాదు..ఏపీకి హెూదా వద్దు..ప్యాకేజీ ముద్దు అంటే నిజమే..ప్యాకేజీనే కరెక్ట్ అంటారు వేమూరి.ఇలా చంద్రబాబు పిల్లిని చూసి ఇది పులి అని అంటే ఔను బాబుగారు చెప్పారు..అది పిల్లికాదు..పులి అని వేమూరి రాధాకృష్ణ ప్రజలకు నమ్మకం కల్పిస్తారు.ఎవరైనా అది పులికాదు..పిల్లి అంటే వేమూరి రాధాకృష్ణ శివాలెత్తుతారు..అది పులే..పిల్లి ఎలా అవుతుంది? మా విజనరీ చంద్రబాబు చెప్పారు కావున అది ముమ్మాటికీ పులే..మీరంతా సైకోలు..నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధితో బాధపడుతున్నారు అంటూ తీవ్ర రాతలను వేమూరి ప్రతీ వారం కొత్తపలుకులో హితబోధ చేస్తూనే ఉంటారు.ఈ వారం కూడా ఏపీ రాజధాని విషయంలో కూడా ఇలానే జరిగింది. అమరావతి కన్నా 'మావీగన్' బెటర్ అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన ప్రతిపాదనపై జర్నలిజం కట్టుబాట్లను మీరడం కలకలం రేపుతోంది.గతంలో కూడా వేమూరి ఓ సైకియాట్రిస్ట్ అవతారమెత్తిన విషయం తెల్సిందే.ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధి ఉందని నిర్ధారించిన విషయం చూశాం. మరోసారి వేమూరి రాధాకృష్ణ న్యాయమూర్తిగా మారి వైఎస్ జగన్‌కి పదేండ్ల శిక్ష ఖాయం అంటూ తనే తీర్పులు ఇచ్చిన సందర్భాలు చూశాం.వేమూరి రాధాకృష్ణ తన ఆరాధ్య దైవం చంద్రబాబు కోసం ఏ అవతారమైనా ఎత్తగలడు..ఎంత భజన అయినా చేయగలడు.ఇందులో తప్పుపట్టాల్సిన అవసరం లేదు కావచ్చు.ఎందుకంటే చంద్రబాబు ఎదుగుదలతోనే తన ఎదుగుదల మిళితమైందనే కృతజ్ఞతా భావం కావచ్చు.సరే..బాబును ఎంత భజన చేసుకుంటే చేసుకోనీయండి..కానీ ఓ జర్నలిస్టుగా ఉండి మాజీ సీఎం,ఓ పార్టీ అధినేత,గణనీయమైన ఓటు బ్యాంకు ఉండి అత్యధిక ఫాలోయింగ్ ఉన్న నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని పట్టుకుని నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధి జగన్‌కి ఉన్నదని అనడమే కాక ఇప్పుడు ఏకంగా జగన్ మాటను గుడ్డిగా నమ్మే నేతలు, కార్యకర్తలు వెన్నెముక లేని వారంటూ జగన్ ఆదేశిస్తే వారి భార్యలను చెల్లిలిగా భావించి ఇంకొకరితో పెళ్ళి చేయడానికి కూడా వెనకాడరంటూ దారుణమైన వ్యాఖ్యలు చేయడం చూస్తే వేమూరి రాధాకృష్ణ జర్నలిజం ఏ స్థాయిలోకి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. నిర్లజ్జగా తన మీడియా స్వేచ్ఛపేరిట కొత్తపలుకులో వారం వారం రాసే వికారాలు చూస్తే సభ్యసమాజం తలదించుకుంటోంది.ఇంత దారుణంగా ఓ జర్నలిస్టు ప్రతిపక్ష పార్టీలపై కలం మాటున విషం కక్కడం వేమూరిలో వైఎస్ జగన్ మీద ఎంత ద్వేషం ఉందో అర్థం అవుతుంది.వేమూరి రాధాకృష్ణకు అలివి కాని అహంభావం ఉంది.ఆయన చేసే ఇంటర్వ్యూలు చూస్తే ఎవరికైనా ఈ విషయం అర్థమవుతుంది.ఓ సీఎంతో ఇంటర్వ్యూ చేసేటప్పుడు కాలు మీద కాలు వేసుకుని అహంకార పూరిత ప్రశ్నలు అడగటం చూస్తూనే ఉంటాం. కొత్తపలుకు పేరిట రాధాకృష్ణ రాస్తున్న రాతలు నీతిమాలిన జర్నలిజమే.ఇలాంటి జర్నలిజంతో వేమూరి రాధాకృష్ణ యావత్ పాత్రికేయ ప్రపంచాన్ని పతనావస్థకు చేర్చుతున్నారు.వాస్తవానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు, మీడియా పనిచేయాలి.ప్రజాసమస్యల మీద నిజమైన వాస్తవిక కథనాలను ప్రచురిస్తే పాలకులు తప్పులను సరిచేసుకుని ప్రజలకు మేలు చేస్తారు.అదే జర్నలిజం.మరి వేమూరి రాధాకృష్ణ చేస్తున్నదేంటి? అటు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ మీద నిత్య కథనాలను వండివార్చడం.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అదే కథనాలు వండటం చూస్తున్నాం.మరి ప్రజాసమస్యల మీద అధికార పక్షాన్ని ప్రశ్నించాల్సిన మీడియాలు ప్రతిపక్షాల మీద విషం కక్కడం విడ్డూరమే.నిజానికి ఈ వారం కొత్తపలుకు వేమూరిని పూర్తిస్థాయిలో దిగజారుడు జర్నలిస్టుగా నిలబెట్టిందనే విమర్శ సర్వత్రా వ్యక్తమవుతోంది.అయితే ఏపీలో చంద్రబాబు పాలనలో అనేక ప్రకృతి విపత్తులు,ప్రమాదాలు, మానభంగాలు, నేరాలు జరుగుతున్న సందర్భంలో కావాలనే ప్రజల చర్చను వేరే వైపు మళ్ళించే ఎత్తుగడలో భాగంగానే ఈవారం కొత్తపలుకు శీర్షికలో మహిళలపై దిగజారిన వ్యాఖ్యలు చేయడం వెనక ఉన్న దురుద్దేశం అని కొందరంటున్నారు.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడిని ఎత్తుకోనంతగా చంద్రబాబుని ఓ వర్గం మీడియా ఎంతలా భుజాలకెత్తకుంటున్నదో ఆశ్చర్యం కల్గించకమానదు. ఇలా ఎంత డప్పుకొట్టుకున్నా తప్పుపట్టాల్సిన పనిలేదు.ఎందుకంటే తమ ఎదుగుదల..తమ నేతతోనే అనే సత్యాన్ని వేమూరి వారు బాగా వంటపట్టించుకున్నారు కాబట్టే తన కలాన్ని ఎటైనా వంచగలడు.ఎవరికైనా తాకట్టుపెట్టగలడు.అదే వేమూరి రాధాకృష్ణకి తెల్సిన జర్నలిజం అని అంటున్నారు.అయితే ఒక్కటి మాత్రం నిజం..ఇప్పటికే ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పాత్రికేయంపై ప్రజల్లో విశ్వసనీయత ఏమాత్రం లేదు.ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిజంపై తూ..అని ఉమ్మేసే కార్యక్రమానికి వేమూరి రాధాకృష్ణ వేగంగా తన కలాన్ని ఉపయోగిస్తుండటం విశేషం.పత్రికా స్వేచ్ఛ ఉండాల్సిందే.అది కేవలం జర్నలిస్టులకు మాత్రమే. జర్నలిస్టుల ముసుగులో, నిష్పక్షపాత ముసుగులో నీతిని వీడి కలాన్ని తాకట్టుపెట్టే సంస్థలకు మాత్రం కాదు.కానీ దురదృష్టవశాత్తు నిజాయితీగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో అనేక దాడులు,కేసులను ఎదుర్కొంటున్న చిన్న చిన్న జర్నలిస్టుల పక్షాన ఏ రాజకీయ నేత,మేధావులు నోళ్లు తెరవరు.అదే వేమూరి వంటివారికి చీమకుట్టినా తమ కళ్లలో నీళ్లు నింపుకుని పత్రికా స్వేచ్ఛపై దాడలు తగదంటూ గొంతులు చించుకునే మేధావులు,నేతలు కోకొల్లలు.వారు చెప్పారు కాబట్టి అది పత్రికా స్వేచ్ఛపై దాడి అనుకోవాల్సిందే. ఇట్లాంటి దాడులను అందరం ఖండించాల్సిందే.ఏది నిరసనో..ఏది దాడో? జర్నలిజం పాఠాల్లో అర్థం వెతకాల్సిందే. మనం చేస్తే నిరసన.. ఇతరులు చేస్తే అది దాడి..దాడి అంటే మామూలు దాడి కాదు ..పత్రికా స్వేచ్ఛ మీదనే దాడి.ఇప్పుడు వేమూరి రాధాకృష్ణ రోత రాతలపై నిరసనలు కాదు అవి పత్రికా స్వేచ్ఛపై దాడులు. ఎందుకంటే మాజీ ఉప రాష్ట్రపతి వంటి వారు చెప్పారు కాబట్టి.

.............

మానసాని కృష్ణారెడ్డి, 9618616110

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాల పర్వం

**రెండు ఫ్లోర్ల పర్మిషన్‌తో ఆరు, ఏడు అంతస్తుల భవనాలు**
**టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**
**శేరిలింగంపల్లి, మియాపూర్, శ్రీజన చర్యలపై ప్రజలలో ఆశలు**



జనోదయ : శేరిలింగంపల్లి

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు పెరుగుతూ నగర అభివృద్ధికి సవాల్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా శేరిలింగంపల్లి, మియాపూర్, కూకట్‌పల్లి, మాదాపూర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో బిల్డర్లు నిబంధనలను బేఖాతరు చేస్తూ భారీగా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. నిబంధనల ప్రకారం కేవలం రెండు అంతస్తుల నిర్మాణానికి మాత్రమే అనుమతి తీసుకుని, వాస్తవానికి ఆరు నుంచి ఏడు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం నిర్మాణ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా, భవన భద్రత, అగ్నిమాపక సౌకర్యాలు, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు వంటి అనేక సమస్యలకు దారితీస్తోంది. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కొందరు అధికారులు బిల్డర్లతో కుమ్మక్కై అక్రమాలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలు చెబుతున్న దాని ప్రకారం, ఫిర్యాదులు నమోదు చేసిన తర్వాత కూడా పరిశీలన పేరుతో ఆలస్యం చేయడం, లేదా పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సాధారణంగా మారింది. దీని వల్ల బిల్డర్లు ధైర్యంగా మరిన్ని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పరిస్థితి నెలకొంది. ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఈ సమస్యపై దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను కూల్చివేయడం, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, సంబంధిత అధికారులపై కూడా విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. నగర అభివృద్ధి సక్రమంగా జరగాలంటే, నిర్మాణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం అత్యవసరం. లేకపోతే భవిష్యత్తులో మౌలిక సదుపాయాలపై తీవ్రమైన ఒత్తిడి పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య వెనుక ప్రధాన కారణాలు మూడుగా కనిపిస్తున్నాయి: అధికారుల నిర్లక్ష్యం, అవినీతి నియంత్రణ వ్యవస్థల బలహీనత, వేగంగా పెరుగుతున్న రియల్ ఎస్టేట్ ఒత్తిడి, ప్రస్తుతం పరిస్థితి చూస్తే, అక్రమ నిర్మాణాలు కేవలం చట్ట ఉల్లంఘన కాకుండా ప్రజల భద్రతకు కూడా ప్రమాదంగా మారుతున్నాయి. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు, పార్కింగ్, నీటి సమస్య, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఈ భవనాలు పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అక్రమ నిర్మాణాలపై తక్షణ విచారణ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన భవనాల కూల్చివేత, బాధ్యులైన బిల్డర్లు, అధికారులపై కఠిన చర్యలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన పర్యవేక్షణ ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. కొత్త కమిషనర్ తీసుకునే నిర్ణయాలు ఈ సమస్యకు ఎంతవరకు పరిష్కారం చూపుతాయో వేచి చూడాల్సి ఉంది.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే "జయంతి వేడుకలు"

**మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలి**
**టీపీసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్**
**తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్**



జనోదయ : వరంగల్ ప్రతినిధి

మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా వరంగల్ నగరంలో ఓసిటీ లోని తెలంగాణ బీసీ ప్రజా సంఘం కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం నాయకులు మహిళా నాయకులు వరంగల్ జిల్లా లోని పలు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నాయిని భరత్ మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే ఆశయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అదే విధంగా రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పెద్ద సంఖ్యలో సీట్లు కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసిసి కార్యదర్శి మీసాల ప్రకాశ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషి మరువ లేనిదని ఈరోజు మహిళలు చదువుకుంటున్నారు అంటే ప్రధాన కారణం జ్యోతిబాపూలే దంపతుల వల్లనే అని అన్నారు. బీసీ ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని బీసీల అభివృద్ధికై నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, వాసం సాంబయ్య, సురేష్, రంజిత్, సంజీవ్ కుమార్, గుడికందుల వీరేశం, నాగుల రవి సాగర్, కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, బాలినేని సురేష్, ఓని భాస్కర్, చింతకుల అనిల్, బోగి సువర్ణ సురేష్, బీసీ మహిళ రాష్ట్ర కార్యదర్శి చిత్తారి రజిత, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బాసాని సంధ్యారాణి, వరంగల్ జిల్లా నగర అధ్యక్షురాలు తోట సాగరిక, శ్రీ విద్య, గొర్రెకుంట మాజీ సర్పంచ్ జన్ను రేణుక సీనియర్ నాయకురాలు కవిత తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్మీడియట్ ఫలితాలు

**వాట్సాప్ మీసేవ ద్వారా మొబైల్‌లోనే అందుబాటులోకి**
**580కి పైగా సేవలతో తెలంగాణ వాట్సాప్ మీసేవ విస్తరణ**

జనోదయ : మంథని

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో 2025 నవంబర్ 18న ప్రారంభమైన తెలంగాణ మీసేవ వాట్సాప్ చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్ రాష్ట్రంలో వేగంగా ప్రజాదరణ పొందుతోంది. ప్రస్తుతం ఈ వేదిక ద్వారా 580కి పైగా ప్రభుత్వ సేవలు పౌరులకు అందుబాటులో ఉన్నాయి. తాజా విస్తరణలో భాగంగా, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ విద్యార్థులు ఏప్రిల్ 12, 2026 నుండి తమ పరీక్షా ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఇందుకు ఎలాంటి లాగిన్ అవసరం లేకుండా, సర్వీస్ సెంటర్‌కు వెళ్లాల్సిన అవసరం కూడా లేదు. ఇప్పటికే ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా లక్షలాది మంది విద్యార్థులు ఇంటర్ మరియు ఎస్ఎస్సీ హాల్ టికెట్లు సులభంగా పొందిన విషయం తెలిసిందే. వాట్సాప్ ద్వారా ఫలితా లు పొందే విధానం: 80 9695 8096 నంబర్‌ను పేరుతో సేవ్‌చేసుకోండి. వాట్సాప్‌లో "హాయ్" అని మెసేజ్ పంపండి. ఎంపికను క్లిక్ చేయండి. మీ రోల్ నంబర్, సంవత్సరం (1వ / 2వ), స్ట్రీమ్ (జ నరల్ / వొకేషనల్) నమోదు చేయండి. సబ్మిట్ చేయగానే ఫలి తం వెంటనే అందు తుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బా బు మాట్లాడుతూ, "మీ సేవ వాట్సాప్ కేవలం సేవ మాత్రమే కాదు --- ప్రజలు రోజు వారీగా ఉపయోగించే వేదికపైకి ప్రభు త్వ సేవలను తీసుకురావడమే మా లక్ష్యం " అని పేర్కొన్నారు.



## నారాయణ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారం

**మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్**



జనోదయ : మంథని

మంథని డిపోకు చెందిన కె. నారాయణ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ ఖండించారు. బ్యాకప్ సూపర్వైజర్ సదానందం తన విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. క్యాష్ కౌంటింగ్ మిషన్ రెండేళ్ల క్రితమే చెడిపోయిందని, ప్రింటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయని చెప్పారు. డిపోలో ఎలాంటి అవకతవకలు లేవని, తప్పు చేసిన వారికే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వార్తలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆడపిల్ల పుడితే తల్లిని నిందించడం "మూర్ఖత్వం"



## వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

జనోదయ వరంగల్ ప్రతినిధి

శాస్త్రీయ అవగాహన లేకనే అబార్షన్లు, హత్యలు ఐనవోలు ఉదంతంపై ఎమ్మెల్యే ఘాటు స్పందన అంగన్‌వాడీల సమావేశంలో అవగాహన కల్పించాలని పిలుపు సమాజంలో ఆడపిల్లల పట్ల పెరుగుతున్న వివక్షను, మూఢనమ్మకాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తీవ్రంగా ఖండించారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఐసిడిఎస్ (×జణూ) ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. బిడ్డ పుట్టుకలో తల్లి పాత్ర కేవలం జన్మనివ్వడం మాత్రమేనని, శాస్త్రీయంగా బిడ్డ లింగ నిర్ధారణ పురుషుడి క్రోమోజోములపైనే ఆధారపడి ఉంటుందని వివరించారు. పురుషుడిలోని" క్రోమోజోమ్ కలిస్తేనే మగబిడ్డ పుడతారని, ఈ కనీస అవగాహన లేకుండా ఆడపిల్ల పుడితే తల్లిని బాధ్యురాలిని చేయడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఇటీవల ఐనవోలు మండలంలో ఆడపిల్ల పుట్టిందని అబార్షన్లు చేయించడం, పుట్టిన బిడ్డను చంపడం వంటి అమానవీయ ఘటనలను గుర్తు చేస్తూ.. ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మూర్ఖపు ఆలోచనల నుంచి సమాజాన్ని బయటపడేయడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులకు శాస్త్రీయ విషయాలపై అవగాహన కల్పించి, ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## సిఐటియు

### పూలే స్ఫూర్తితో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరిక



జనోదయ : మంథని

మంథని ఎన్‌పీడీసీఎల్ డీఈ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఆన్‌మాండు, పీస్‌రేట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నాలుగు రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ, విద్యుత్ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషిస్తున్నారని, వారిని ఉద్యోగులుగా గుర్తించకపోవడం అన్యాయమని విమర్శించారు. ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రాత్రింబవళ్లు పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు. వెంటనే యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, బాబు రవి తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని' ప్రభుత్వాసుపత్రిలో అడిక్షన్ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన డిసిపి రాంరెడ్డి

జానోదయ : గోదావరిఖని

సమాజంలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు, వ్యసన బాధితులకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు గోదావరిఖని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో శనివారం ప్రత్యేకంగా "అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ"ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, జిడికె-1వ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగం సమాజానికి ప్రమాదకరమని, అలాంటి వ్యసనాల నుండి బయటపడటానికి ఇలాంటి చికిత్స కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డా. అరుణ, డా. కృపాబాయి(సిఎస్ఆర్ఎంఓ), డా. రాజు, డా. రవివర్మ (సైకియాట్రిస్ట్) పాల్గొని వ్యసనాల వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలు, వాటి నివారణ గురుంచి వివరించారు. వ్యసన బాధితులు సరైన సమయంలో చికిత్స పొందితే




పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కొత్త కేంద్రంలో డ్రగ్స్ అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్, మత్తు పదార్థాల విష ప్రభావ సంరక్షణ విభాగంతో పాటుగా ఔషధ చికిత్స, పునరావాస సేవలు అందుబాటులో ఉండనున్నాయని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఈకార్యక్రమంలో మెడికల్ స్టూడెంట్స్, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మహాత్మా జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలు

జానోదయ : గోదావరిఖని

సింగరేణి అర్జీ-1 జిఎం కార్యాలయంలో శనివారం మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు, పుష్పాలు వేసి నివాళులర్పించారు. ఆలాగే బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అద్వర్యంలో ఆర్జీ.1 ఏరియాలోని జిడికె,1 అండ్ 3, 2 అండ్ 2ఎ, 11 ఇంక్లైన్ గనులు, ఓసి-5, అన్ని డిపార్ట్ మెంట్ లలో మహాత్మా జ్యోతీబా పూలె జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ... సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడటైన జ్యోతీబా పూలే గోవిందరావ్ వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని, వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులు ఐఖ్యంగా




ఉండాలని తెలిపారు. జ్యోతీబా పూలే చేసిన సామాజిక సేవకు గుర్తుగా ప్రజలు ఈయనను 'మహాత్మా' అని పిలుచుకుంటారన్నారు. అప్పట్లో అణగారిన వర్గాలకు, మహిళలకు చదువు అందేది కాదని విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నమ్మారని తెలిపారు. పూలే కేవలం మాటలకే పరిమితం కాకుండా, సమాజంలో అంటరానితనం తొలగించడానికి తన ఇంట్లోని మంచి నీళ్ల ట్యాంకును కూడా అందరికీ అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులకు జ్యోతిభా పూలే ఒక గొప్ప ప్రేరణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బిసి అండ్ ఓబిసి సెక్రటరి బత్తుల పోషం, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రామ మోహనరావు, ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు దేవులపల్లి రాజేందర్, పెంచాలా తిరుపతి, దీటి చంద్రమౌళి, అధికారుల సంఘం ప్రతినిధి కోలా మల్లేష్, డివై.పియం నాగుల వేణు, జియం ఆఫీస్ ఎఐటియుసి ప్రతినిధి ఇజ్జగిరి రాజు, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, పిఏ పూట్ల దేవాచారి ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
జనోదయ



# అమెరికా వాణిజ్య ఒప్పందాలతో "దేశీయ రైతంగానికి తీవ్ర నష్టం"

## ఏప్రిల్ 13న ఇందిరా పార్కు వద్ద రైతు సంఘాల ధర్నా
## సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) సమావేశంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించిన నేతలు



జనోదయ : వరంగల్ ప్రతినిధి

భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలతో దేశీయ వ్యవసాయం దివాలా తీసి రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడతారని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఏ ఐ పి కే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి చుక్క మొగిలి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే ఎం) ఆధ్వర్యంలో రైతు సంఘాల జిల్లా సమావేశం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అధ్యక్షతన అబ్బని కుంటలోని రైతు భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా ట్రంపు లకు లొంగిపోయి కార్పొరేట్ శక్తులకు అమెరికా కు ఊడిగం చేస్తుందని, ఈ క్రమంలో దేశ సార్వభౌమత్వాన్ని లౌకిక విధానాలను తాకట్టు పెట్టి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని దేశీయ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేస్తే 18% సుంకాలు విధిస్తున్న అమెరికా కు మేలు చేకూర్చే విధంగా అమెరికా ఉత్పత్తులు భారత్ కు వస్తే మాత్రం సున్నా పన్నును విధించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికే 11 శాతం పత్తిపై దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడంతో పత్తి ధర గణనీయంగా పడిపోయిందని దీనికి తోడు నూతన విత్తన చట్టం విద్యుత్ చట్టం రైతాంగంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోందని ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగం తిరగబడక తప్పదని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ అమెరికా వానిజప్పందాలను వ్యతిరేకిస్తూ.. రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్ని రుణ విముక్తి చట్టాన్ని చేయాలని వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. కోరుతూ ఈనెల 13న ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేపట్టినట్లు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజన్న పాల్గొన్నారు.

# ఘనంగా కేతిరి రాజశేఖర్ "జన్మదిన వేడుకలు"



## కేతిరి రాజశేఖర్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

జనోదయ వరంగల్ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా కేతిరి రాజశేఖర్ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ రాజశేఖర్ ను శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేతిరి రాజశేఖర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, తెలంగాణ ఉద్యమకారులు పులి రజనీకాంత్, రామ్మూర్తి 14వ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ పార్టీలకు చెందిన డివిజన్, వివిధ కాలనీలకు చెందిన నాయకులు ఉన్నారు.

# ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో "అత్యంత కీలక పాత్ర అంగన్వాడీలదే"

## పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ సులభతరం
## అంగన్వాడీ టీచర్ల పని తీరు మెరుగుపర్చేందుకు నూతన స్మార్ట్ ఫోన్ల పంపిణీ
## పిల్లలను స్వంత బిడ్డలుగా చూసుకోవాలి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి
## వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు





జనోదయ : వరంగల్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని వీవీ= గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన 150 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. చిన్నారులకు అత్యధిక పోషక విలువలు కలిగిన బాలామృతం అందిస్తున్నట్లు చెప్పారు. మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రీ స్కూల్స్ ఏర్పాటు చేసి చిన్నారులకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా ప్రీ స్కూల్స్ నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల పోషణ, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.అంగన్వాడీ టీచర్లకు అందజేస్తున్న మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ్ ట్రాకర్ యాప్ సహాయంతో పిల్లల ఆరోగ్య వివరాలు, పోషకాహార కార్యక్రమాల సమాచారాన్ని సులభంగా నమోదు చేసి పై అధికారులకు పంపే అవకాశం కలుగుతుందని చెప్పారు. దీంతో సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజలకు అందుతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్యమైన బాధ్యత అంగన్వాడీ సిబ్బందిదేనని, వారి సేవలను ప్రభుత్వం గుర్తిస్తూ.. అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం మరియు మహిళ సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.అంగన్వాడీ సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డి డబ్ల్యూ ఓ, సిడిపిఓ, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.